## దటీజ్ తెలంగాణ

ఉమ్మడి పాలనలో 2014కు ముందు తెలంగాణలో సుమారు 12వేల పరిశ్రమలు ఉండగా, బీఆర్ఎస్ సర్కారు వచ్చాక ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, సింగిల్ విండో అనుమతులు, ప్రోత్సాహకాలు అందించడంతో 23వేలకు పైగా కంపెనీలు ఏర్పడ్డాయి.



సంక్షేమం

హైదరాబాద్ వాసులకు తాగునీటి కష్టాలను తీర్చాలన్న ఉద్దేశంతో సురక్షితమైన తాగునీటిని ఇంటింటికీ ఇచ్చేలా కేసీఆర్ సర్కారు పటిష్ట ప్రణాళికలను అమలు చేసింది. అపార్ట్‌మెంట్లలో ప్రతి ఫ్లాట్‌కూ, ఇంటింటికీ నెలకు 20 వేల లీటర్ల వరకు ఉచితంగా నీటిని సరఫరా చేస్తున్నది.

ఉచిత నీటి సరఫరా

ప్రారంభం 2020

## కేసీఆర్ కిట్.. సూపర్ హిట్



2014కు ముందు: ఈ పథకం లేదు

పథకం ప్రారంభం: 2017, జూన్ 2

ప్రభుత్వ సాయం

మగబిడ్డ పుడితే రూ.12వేలు

ఆడబిడ్డ పుడితే రూ.13వేలు

రూ.2,000 విలువైన కిట్

ఇప్పటివరకు లబ్ధిదారులు : 13,90,636

చేసిన ఖర్చు రూ.1,262 కోట్లు

పథకం ఫలితాలు

| | 2014లో | ప్రస్తుతం |
|---|---|---|
| మాతృమరణాలు (వెయ్యిమందికి) | 92 | 43 |
| శిశుమరణాలు (వెయ్యిమందికి) | 39 | 21 |
| సురక్షిత ప్రసవాలు (శాతం) | 61 | 100 |
| ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు (శాతం) | 32 | 76.3 |

100 శాతం గర్భిణుల రిజిస్ట్రేషన్లతో దేశంలోనే తెలంగాణ టాప్


గర్భిణులకు చెకప్‌లు, టీటీ, బూస్టర్ వేయడంలో 91 శాతంతో అగ్రగామి

100 శాతం పిల్లలకు టీకాలు వేస్తున్న రాష్ట్రం తెలంగాణే

✪ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సాయం (ప్రధాన మంత్రి మాతృవందన యోజన) రూ.5 వేలు

ఇతర రాష్ట్రాల్లో...

- గుజరాత్: రూ.5 వేలు
- మధ్యప్రదేశ్: రూ.5 వేలు
- రాజస్థాన్: రూ.6 వేలు
- మహారాష్ట్ర: రూ.6 వేలు
- కర్ణాటక: రూ.6 వేలు





ప్రాచీన కవుల అక్షర సేద్యానికి సాహిత్యమే అసలు సాక్ష్యం. అది భావి తరాలకు చేరాలి. అస్తిత్వం అర్థం కావాలి. కానీ సమైక్య పాలనలో అది జరగలే. స్వరాష్ట్రం సిద్ధించాక ఆ బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం భుజాన వేసుకున్నది. తెలుగు కవులకు గౌరవమిచ్చి స్మరించుకుంటున్నది. తాళ ప్రతులపై రాసిన సాహిత్యాన్ని డిజిటలైజేషన్ చేస్తున్నది. నేటి యువతలో దాగి ఉన్న సాహిత్యాన్ని తట్టి లేపేందుకు పాటు పడుతున్నది. సాహిత్య బాటకు కొత్త దారులేస్తున్నది.

# పోతన స్మృతిలో.. సోమన యాదిలో..

తెలంగాణ కవులకు పట్టం కట్టిన ప్రభుత్వం

భావితరాలకు అందించేందుకు డిజిటలైజేషన్

బమ్మెర, పాలకుర్తిలో స్మృతి వనాలు

తెలుగు సాహిత్యంలో ప్రత్యేకతను చాటుకున్న కవులను స్మరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. బమ్మెర పోతన, తెలుగులోనే తొలి కవిగా ప్రసిద్ధి పొందిన పాల్కురికి సోమనాథుడు నివసించిన ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నది. చారిత్రక వైభవాన్ని తెలియజేసేలా గొప్ప నిర్మాణాలు జరుగుతున్నాయి.

### రూ.60 కోట్లతో అభివృద్ధి..

జనగామ జిల్లాలోని పలు ప్రాంతాలను దాదాపు రూ.60 కోట్లతో ప్రభుత్వం పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నది. 2017, ఏప్రిల్ 28న బమ్మెరలో పోతన స్మృతి వనం నిర్మాణ పనులను సీఎం కేసీఆర్ ప్రారంభించగా పనులన్నీ పూర్తయ్యాయి. బమ్మెరలో పోతన మ్యూజియం, థియేటర్, స్మృతి వనం, పోతన సమాధి, ఆయన పొలం వద్ద బావితో పాటు కొత్తగా రోడ్ల నిర్మాణం జరుగుతున్నది.

### ఆలయాలన్నీ స్పెషల్ కారిడార్‌గా..



పోతన, సోమనాథుల రచనలను భావితరాలకు అందించేందుకు లైబ్రరీ, స్మృతి మందిరాల నిర్మాణం జరుగుతున్నది. పోతన సమాధి, ఆయన వ్యవసాయం క్షేత్రాన్ని, బావిని పురావస్తు శాఖ తీర్చిదిద్దుతున్నది. పాలకుర్తికి రూ.10.50 కోట్లు, బమ్మెరకు రూ.7.50 కోట్లు, వల్మిడికి రూ.5.50 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో పాలకుర్తి, వల్మిడి, బమ్మెరలోని దేవాలయాలన్ని స్పెషల్ కారిడార్‌గా అభివృద్ధి చేశారు.

పాలకుర్తిలో సోమనాథుని మందిరం, స్మారక విగ్రహం, స్మృతి మందిరం, లైబ్రరీ, కల్యాణ మండపం, గార్డెనింగ్‌తో పాటు ప్రధాన రోడ్లకు అనుసంధానంగా కొత్త రోడ్లను నిర్మించారు. పాలకుర్తిలో సోమనాథుడి (12 అడుగులు), బమ్మెరలో పోతన (22 అడుగులు) విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

### తాళ ప్రతుల డిజిటలైజేషన్..

వరంగల్‌లోని పోతన విజ్ఞాన పీఠం ఆవరణలో ప్రభుత్వం డిజిటల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేసింది. బమ్మెర జీవిత విశేషాలను, సమగ్ర సాహిత్యాన్ని అందరికీ అందుబాటులో ఉంచింది. తాళప్రతులపై రాసిన సాహిత్యాన్ని ప్రస్తుత టెక్నాలజీతో డిజిటలైజేషన్ చేసింది. మ్యూజియంలోకి అడుగు పెట్టగానే చుట్టూ కనిపించే భారీ, చిన్న ఎల్ఈడీ స్క్రీన్లపై పోతన రచనలు దర్శనమిస్తాయి. సాహిత్య అంశాలపై చర్చలు నిర్వహించేందుకు ప్రత్యేక హాలును నిర్మించింది. మ్యూజియం ముందు భాగంలో నిర్మించిన కొలను ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నది.

... గోపాల్ పిన్నింటి

## సోషల్ యాంగిల్



### గాన్నుంచే తెలంగాణ..

*మహారాష్ట్ర నుంచొస్తున్న ఓ లారీ డ్రైవర్, ఆ రాష్ట్ర సరిహద్దులోని ఓ చాయ్‌కొట్టు యజమాని మధ్య సంభాషణ..*

**డ్రైవర్ :** బాబాయ్ ఓ చాయ్ ఇవ్వు..
**చాయ్‌వాలా :** చాలా దూరం నుంచి అస్తున్నట్టున్నవ్.. బాగా అలసిపోయినవ్..
**డ్రైవర్ :** దూరమా పాడా.. జస్ట్ 5కి.మీటర్లే గీ రోడ్డు పొంటి అచ్చిన.. ఎంత అలసిపోయిన్నో సూడు.
**చాయ్‌వాలా :** అయితాయె గానీ చాయ్ ఎట్లుందో సెప్పకపోతివి..
**డ్రైవర్ :** మంచిగనే ఉందిగని.. ఈన్నుంచి తెలంగాణ ఇంకెంత దూరం బోవాలే..
**చాయ్‌వాలా :** ఈ గతుకుల రోడ్డు అయిపోయి యాడైతే రోడ్డు నున్నగొస్తదో 'గాన్నుంచే తెలంగాణ' పో.. మళ్లొచ్చేటప్పుడు అక్కడి సంగతులు సూసి నా సెవినేసిపో..
**డ్రైవర్ :** సరే బాబాయ్..

*తిరుగు ప్రయాణంలో..*
**చాయ్‌వాలా :** కాకా అచ్చినవా కూసో.. ఇగో చాయ్ దీస్కో.. ఎట్లుంది మరి తెలంగాణ..
**డ్రైవర్ :** ఏం జెప్పాలే.. ఒకటా రెండా.. అక్కడ ఎవల్ని పలకరించినా 'జై కేసీఆర్' అంటున్నరు..
**చాయ్‌వాలా :** అగో.. అక్కడ గంత మంచిగుందా పనితనం
**డ్రైవర్ :** ఒక్క మాటలో జెప్పాలంటే సూపర్ బాబాయ్.. ఇగ నేను లారీని గటే నడుపుకుంటా.. ఇటు రాను.. అనుకుంటూ పయనమయ్యాడు డ్రైవర్.

- సురేందర్ బండారు



వనపర్తిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల

▪ ఏరియల్ వ్యూ : వనపర్తి

# వనపర్తిలో విద్యావికాసం

**మెడికల్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, నర్సింగ్ కళాశాలల ఏర్పాటు**

**64 ప్రాంతాల్లో మినీ లిఫ్టులు..**

**గెలుపు తనదేనని మంత్రి, నిరంజన్‌రెడ్డి ధీమా**

*పూర్వం ఇక్కడ వనాలు ఎక్కువగా ఉండడం వల్ల వనపర్తి అనే పేరు వచ్చింది. స్వాతంత్ర్యం రాకముందు ఇది ఒక సంస్థానం. విలీనం తర్వాత ఎన్నికల్లో ఇక్కడి సంస్థానాధీశుల ప్రభావం ఎక్కువగా ఉండేది. వీరిని నిలువరించేందుకు అనేక ఉద్యమాలు జరిగాయి. గోల్కొండ పత్రిక సంపాదకులు, సాహితీవేత్త సురవరం ప్రతాప్‌రెడ్డి వనపర్తి తొలి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. బీఆర్ఎస్ హయాంలో వలసల వనపర్తి నేడు సస్యశ్యామలమైనది.*

వనపర్తి నియోజకవర్గం 1952లో ఏర్పాటయ్యింది. ఇప్పటి వరకు 16 సార్లు ఎన్నికలు జరగ్గా 11 సార్లు కాంగ్రెస్, టీడీపీ 4 సార్లు గెలిచాయి. తెలంగాణ ఏర్పాటయ్యాక రెండోసారి వచ్చిన 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అధిక మెజారిటీతో వనపర్తి కోటపై గులాబీ జెండా ఎగురవేశారు. వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సంస్కరణలకు నాంది పలికారు.


**రాష్ట్రమంతటా టీఆర్ఎస్ విజయ ప్రభంజనం మోగించింది. కానీ ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో టీఆర్ఎస్ జెండాను భుజాన వేసుకున్న నిరంజన్‌రెడ్డి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. ఉద్యమ సారథి, సీఎం కేసీఆర్ నిరంజన్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించారు. అప్పటి నుంచి ఆయన నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు.**

### మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీలు

వనపర్తిలో మెడికల్ కళాశాలతో పాటు ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయించారు. వీటితో పాటు అగ్రికల్చరల్ బీఎస్సీ, బీఎస్సీ నర్సింగ్, మత్స్య కళాశాలలను నెలకొల్పారు. 100 పడకల జిల్లా దవాఖానను 300లకు పెంచారు. 100 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం, రూ.16 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్, 10 డయాలసిస్ బెడ్లను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. 43 ఎకరాల్లో వ్యవసాయ మార్కెట్ యార్డును ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని 7 మండలాల్లో ఒక్క జడ్పీటీసీ మినహా అన్ని మండల పరిషత్‌లు, జడ్పీ, జడ్పీ చైర్మన్ స్థానాలన్నీ బీఆర్ఎస్‌వే. నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తూ కార్యకర్తలు, నాయకులకు మరింత చేరువగా ఉంటూ మంత్రి సింగిరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మరోసారి వనపర్తి కోటపై గులాబీ జెండా ఎగురవేసేందుకు బీఆర్ఎస్ నాయకత్వమంతా సంసిద్ధులై ఉన్నారు.

### వ్యవసాయానికి జీవం..

మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రధానంగా సాగునీటి వనరులపై దృష్టి సారించారు. కాల్వలు, చెరువుల్లో పూడిక తీయించి నీటితో నింపుతున్నారు. 64 ప్రాంతాల్లో మినీ లిఫ్టులను నిర్మించి మెట్ట భూములకు నీరందిస్తున్నారు. ప్రభుత్వం వనపర్తిని జిల్లా కేంద్రంగా చేసి కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల సముదాయాలను నిర్మించింది. విద్యుత్ లో వోల్టేజీ సమస్యలను పరిష్కరించడానికి సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. మొదటి దశలో 389 మంది గిరిజనులకు 455 ఎకరాల పోడు భూమి పట్టాలను అందజేశారు. రైతు వేదికలు, పార్కులు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయించారు.



వనపర్తి జిల్లా ఏదుల రిజర్వాయర్

## నాన్‌స్టాప్ ఫ్లైఓవర్..



హైదరాబాద్‌లోని రేతిబౌలి-గచ్చిబౌలి మధ్య ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో టోలిచౌకి వద్ద అతి పొడవైన ఫ్లై ఓవర్‌ను నిర్మించింది. ప్రధానంగా ఐటీ కారిడార్‌లోని కంపెనీల్లో పనిచేసే ఉద్యోగుల రాకపోకలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రూ. 333 కోట్లతో 2.7 కిలోమీటర్ల దూరం ఆరు లేన్లతో ఈ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేసింది. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద ఈ ప్రాజెక్టును నిర్మించింది.

# ఎంఐఎం కంచుకోట పాతబస్తీ

**నాలుగు దశాబ్దాలుగా 'పతంగి' హవా**

**మహారాష్ట్ర, బీహార్ అసెంబ్లీల్లోనూ అడుగుపెట్టిన మజ్లిస్**

*ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) మజ్లిస్‌గా పిలుచుకునే ఈ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందింది. స్థాపించిన నాటి నుంచి నాలుగు దశాబ్దాల కాలంలో క్రమక్రమంగా తన ఉనికిని చాటుకుంటూ దేశ వ్యాప్తంగా విస్తరిస్తున్నది. తెలంగాణలో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలిచినా హైదరాబాద్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో మాత్రం ఎంఐఎం గెలుస్తుందని ప్రతి సర్వే చెబుతున్నది.*

... నెలకుర్తి శ్రీనివాస్ రెడ్డి



### ఏడు స్థానాలు పక్కా

మజ్లిస్ పార్టీ హైదరాబాద్ పాతబస్తీని కంచుకోటగా మార్చుకున్నది. ఇక్కడ ప్రత్యర్థులకు డిపాజిట్లు సైతం కష్టం అనేటంతగా దూసుకెళ్తున్నది. హైదరాబాద్ లోక్ సభ స్థానానికి 1984 నుంచి గత 40 ఏండ్లల్లో జరిగిన ప్రతి ఎన్నికల్లో ప్రత్యర్థి ఎవ రైనా గెలిచేది మాత్రం ఎంఐఎం పార్టీనే. పాతబస్తీలో అంతగా పాతుకుపోయింది మజ్లిస్ పార్టీ. ప్రస్తుతం ఈ పార్టీ అసెంబ్లీ, శాసనమండలిలో ప్రతిపక్ష హోదాలో ఉన్నది. దేశం లోని బీహార్, మహారాష్ట్ర చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో తన ప్రాబల్యాన్ని చాటుకున్నది. ప్రస్తుతం ఆ పార్టీకి దేశంలో ఇద్దరు ఎంపీలు ఉన్నారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో హైదరాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే సీట్లు పెరిగాయి. అప్పటి వరకు నాలుగు సీట్లలో గెలుస్తూ వచ్చిన ఎంఐఎం 2009 సంవత్సరం నుంచి అన్ని సాధారణ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తున్నది.

### మజ్లిస్ విస్తరణకు అన్ని రాష్ట్రాల్లోనూ పోటీ

తమ పార్టీని విస్తరించడానికి అన్ని రాష్ట్రాల్లోనూ మజ్లిస్ పోటీ చేస్తున్నది. బీహార్‌లో ఐదు అసెంబ్లీ స్థానాలు, మహారాష్ట్రలో ఒక లోక్‌సభ స్థానం, రెండు అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్నది. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో గణనీయమైన స్థానాలను సాధించింది. షోలాపూర్, ఔరంగబాద్, ధూలే, అమరావతి మున్సిపల్ ఎన్నికల్లో లెక్కించదగిన రీతిలో సీట్లను సాధించింది. జీహెచ్ఎంసీ సహా తెలంగాణలోని మున్సిపల్ ఎన్నికల్లో పలు కార్పొరేట్, కౌన్సిలర్ల స్థానాలను కైవసం చేసుకున్నది.